# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 99 | పేజీలు: 4 | వెల: రూ.4/- | ఆదివారం 7 డిసెంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## అమెరికా ప్రమాదంలో హైదరాబాద్ యువతి మృతి

హైదరాబాద్, డిసెంబర్ 6 (నమస్తే ఉదయం)

అమెరికాలో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదంలో తెలుగు యువతి ఉడుముల సహజా రెడ్డి ప్రాణాలు కోల్పోయింది. ఉన్నత చదువుల కోసం నాలుగేళ్ల క్రితం అమెరికా వెళ్లిన ఆమె అనుకోని విధంగా చనిపోయింది. గురువారం రాత్రి ఈ విషాదం చోటుచేసుకుంది. స్టేషన్‌ఘన్‌పూర్ మండలం సముద్రాల ప్రాంతంలోని గుంటూరుపల్లికి చెందిన ఉడుముల జయాకర్ రెడ్డి, శైలజ భార్యాభర్తలు. జయాకర్ దంపతులకు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. పెద్ద కూతురు సహజారెడ్డి 2021లో ఎంఎస్ చదవటం కోసం అమెరికాకు వెళ్లింది. అలబామా యూనివర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న 13 మంది విద్యార్థులు బర్మింగ్‌హామ్‌లోని అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో ఉంటున్నారు. 13 మందిలో ఉడుముల సహజా రెడ్డి కూడా ఉంది. గురువారం రాత్రి అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. మంటల్లో చిక్కుకున్న సహజారెడ్డి అక్కడికక్కడే చనిపోయింది.

### కార్పొరేట్ వర్సిటీలకు

# దీటుగా ఉస్మానియా వర్సిటీ

## అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష



హైదరాబాద్, డిసెంబర్ 6 (నమస్తే ఉదయం)

సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం తన నివాసంలో ఉన్నతాధి కారులతో సమీక్ష నిర్వహించారు. ఈ ప్రణాళికలో భాగంగా వర్సిటీలో ప్రపంచస్థాయి పరిశోధనా కేంద్రాలు, మెగా హాస్టళ్లు, హైటెక్ అకడమిక్ బ్లాకులు నిర్మించనున్నారు. వీటితో పాటు సైకిల్, వాకింగ్ ట్రాక్‌లు, క్రీడా సదుపాయాలు, హెల్త్ కేర్ సెంటర్, కన్వెన్షన్ హాల్ వంటి ఆధునిక హంగులను కల్పించనున్నారు. దీనికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రూపకల్పనలో అధికారులు నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో విద్యార్థులు, ప్రొఫెసర్ల అభిప్రాయాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఇప్పటివరకు సిద్ధం చేసిన డిజైన్ నమూనాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని, వారి సలహాలు స్వీకరించేందుకు ప్రత్యేక వెబ్‌సైట్‌తో పాటు డ్రాప్ బాక్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఓయూ పోరాట స్ఫూర్తిని ప్రతిబింబించేలా చిహ్నాలు ఏర్పాటు చేయాలన్నారు. వర్సిటీలోని చారిత్రక, వారసత్వ కట్టడాలను సంరక్షించాలని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని హాస్టళ్ల నిర్మాణం చేప ట్టాలని సీఎం స్పష్టం చేశారు. ఓయూ అభివృద్ధికి ఎంత ఖర్చు చేయడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన పునరుద్ఘాటిం చారు. పనుల పురోగతిని సమీక్షించేందుకు ఈ నెల10న తాను ఓయూను సందర్శిస్తానని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

### ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి

# నల్గొండ జిల్లాకు నీరు అందిస్తాం



కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోకుండా నిర్లక్ష్యం

ప్రజలను పట్టించుకోకుండా నిరంకుశంగా కెసిఆర్ పాలన

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు

దొడ్డు బియ్యం రద్దు చేసి సన్నబియ్యం ఇస్తున్నాం

పేదలకు 4.50లక్షల ఇళ్లు మంజూరు చేశాం

దేవరకొండ సభలో సిఎం రేవంత్

దేవరకొండ, డిసెంబర్ 6 (నమస్తే ఉదయం)

గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టులను పండబెట్టారని, ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేసి నల్గొండ జిల్లాకు నీరు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఎస్ఎల్‌బీసీను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు, నిర్లక్ష్యం చేశారు. ఎస్ఎల్‌బీసీ ఆగిందని మామ, అల్లుడు డ్యాన్సులు చేస్తున్నారు. ఎవరూ అడ్డుపడ్డా ఎస్ఎల్‌బీసీను పూర్తిచేసి తీరుతాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో రూ.23 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. పోరాటాల పౌరుషం ఉన్న గడ్డ నల్గొండ. నిజాం నిరంకుశ పాలనను ఎదురించిన జిల్లా నల్గొండ. ప్రజా ప్రభుత్వానికి అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు అని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు ఇచ్చింది. రేషన్ కార్డులపై దొడ్డు బియ్యం రద్దు చేసి సన్నబియ్యం ఇస్తున్నాం. పేదల ఆకలి తీర్చినప్పుడే నిజమైన ఇందిరమ్మ రాజ్యం అని మన ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తోంది. దేశంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే. గుజరాత్ సహా దేశంలో మరే రాష్ట్రంలోనూ సన్న బియ్యం ఇవ్వట్లేదు. యూపీఏ ప్రభుత్వ హయాములో రాష్ట్రంలో 25లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరిగింది. గత పదేళ్లలో ఎంతమంది పేదలకు ఇళ్లు ఇచ్చారో కేసీఆర్ చెప్పాలి. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 4.50లక్షల ఇళ్లు పేదలకు మంజూరు చేశాం. లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్లు కల్పించిందే ఇందిరమ్మ ప్రభుత్వం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 25లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసింది. ఒకే విడతలో రూ.2లక్షల చొప్పున రూ.21వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేశాం. రుణమాఫీ పేరిట పదేళ్లపాటు రైతులను కేసీఆర్ మోసం చేశారు. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలను కూడా కేసీఆర్ కలిసేవారు కాదు. ప్రగతి భవన్, ఫామ్‌హౌజ్‌లోకి ఎవ్వరినీ రానివ్వలేదు. కానీ, నిన్న ఇద్దరు సర్పంచ్‌లను కూర్చోబెట్టుకుని మళ్లీ మనకు మంచి రోజులు వస్తాయని చెబుతున్నారు. కేసీఆర్ ఓడిపోయాకే రాష్ట్రానికి, ప్రజలకు మేలు జరుగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు.



భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌కు సిఎం రేవంత్ ఘనంగా నివాళి అర్పించారు. అండేడ్కర్ వర్ధంతి సందర్భంగా.. జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు.

- హైదరాబాద్, డిసెంబర్ 6 (నమస్తే ఉదయం)

### విజన్ డాక్యుమెంట్ ద్వారా

# ప్రపంచాన్ని ఆకర్శిస్తాం

తెలంగాణ భవితకు బాట గ్లోబల్ సమ్మిట్

రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్శించడమే లక్ష్యం

మీడియాకు వెల్లడించిన మంత్రుల భట్టి, శ్రీధర్ బాబు



హైదరాబాద్, డిసెంబర్ 6 (నమస్తే ఉదయం)

గ్లోబల్ సమ్మిట్ తెలంగాణ భవిష్యత్ కు సంబంధించిన సమ్మిట్ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రానికి కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సమ్మిట్ ఉపయోగ పడుతుందన్నారు. గ్లోబల్ సమిట్.. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్‌కు సంబంధించింది, మా విజన్ డాక్యుమెంట్ ద్వారా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గ్లోబల్ సమిట్ వివరాలను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయన మీడియాకు వివరించారు. డిసెంబర్ 8 మధ్యాహ్నం ఒంటిగంటకు గ్లోబల్ సమ్మిట్ ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభిస్తారని చెప్పారు. తొలి రోజు ముఖ్యమంత్రి, మంత్రుల ప్రసంగాలు ఉంటాయని చెప్పారు. మొత్తం 27 సెషన్లు ఉంటాయన్నారు. తెలంగాణ విజన్ డాక్యుమెంటరీ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తామని చెప్పారు. ఈ మేరకు శనివారం గవర్నర్ విష్ణుదేవ్ వర్మను కలిసిన భట్టి సమ్మిట్‌కు ఆహ్వానించారు. డిసెంబర్ 8న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల వరకు ప్రసంగాలు ఉంటాయన్నారు. మధ్యాహ్నం 2.30గంటలకు రేవంత్ ప్రసంగిస్తారని చెప్పారు . మధ్యాహ్నం 3 గంటల నుంచి పలు రంగాలపై చర్చ జరుగుతుందని.. 3 గంటల నుంచి 4 గంటల వరకు విద్యుత్ రంగంపై చర్చ ఉంటుందని తెలిపారు. సెమీకండక్టర్లు, గ్రీన్ ఎర్జీ , ఎరోస్పేస్ ఎడ్యుకేషన్ పై చర్చ జరుగుతుందన్నారు. సాయంత్రం 6గంటలకు సమ్మిట్ ముగుస్తుందన్నారు డిసెంబర్ 9వ తేదీ ఉదయం 10 గంటలకు సమ్మిట్ మళ్లీ ప్రారంభం అవుతుందని భట్టి చెప్పారు. సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంద న్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కోరుకునే వారు ఈ సమ్మిట్ లో పాల్గొనవచ్చని చెప్పారు.

### కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా

# కేంద్రంపై పోరాడుదాం

రౌండ్ టేబుల్ సమావేశంలో కెటిఆర్ పిలుపు




హైదరాబాద్, డిసెంబర్ 6 (నమస్తే ఉదయం)

ప్రపంచంలోనే అత్యంత కుబేరులు భారతదేశంలో ఉన్నారని, అలాగే అత్యంత పేదరికం కూడా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 'ప్రపంచమే కుగ్రామం' అనే పేరుతో అమెరికా, ఐరోపాలో తెచ్చిన చట్టాలను ఇక్కడ తెస్తే కుదరదని హెచ్చరించారు. ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్లలో భాగంగా కొత్త సంస్కర ణలు తెస్తున్నారని, అయితే.. సామాజిక స్థితులను పరిగణనలోకి తీసుకోకుండా ఏ చట్టాలు తెచ్చినా వాటిపై తిరగబడాల్సిందేనని కేటీఆర్ హెచ్చరిక చేశారు. తెలంగాణ భవన్‌లో కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ మీటింగ్‌లో కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. సోనియా గాంధీ ఢిల్లీలో వ్యతిరేకించిన బిల్లును, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా అమలు చేస్తుందని కేటీఆర్ ప్రశ్నించారు. ఇక్కడి నుంచే పోరాటాన్ని మొదలుపెడదామని పిలుపునిచ్చారు. ఢిల్లీలో కేంద్ర కార్మిక మంత్రిని, పార్లమెంటు స్టాండింగ్ కమిటీ సభ్యులను కలుద్దామని.. లేబర్ కోడ్‌ల అమలు ఆపేదాకా అసెంబ్లీ, మండలి సమావేశాలు స్తంభింపజేస్తామని అన్నారు. దీనిపై వరంగల్‌లో తదుపరి రౌండ్ టేబుల్ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. దేశంలో 92శాతం మందికి తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. సిరిసిల్ల చేనేత కార్మికులను ఆదుకునేందుకు పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.3,500 కోట్ల మేర బతుకమ్మ చీరల తయారీకి కేసీఆర్ ఆర్డర్ ఇచ్చారని గుర్తు చేశారు.



పంజాల నందం గౌడ్‌కు ఆహ్వాన పత్రికను అందచేస్తున్న అయ్యప్ప స్వాములు

## ఈ నెల 8న బుద్వేల్‌లో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమం

బుద్వేల్, డిసెంబరు 6 (నమస్తే ఉదయం): బుద్వేల్ శ్రీ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన ఉదయం 9 గంటలకు బుద్వేల్ శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమాన్ని నిర్వహిం చనున్నట్లు సేవా సమితి అధ్యక్షులు ఆర్ దేవేందర్ గౌడ్ గురు స్వామి తెలిపారు. కేశవ గురుస్వామి చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ పూజా కార్యక్రమాలకు నూతన పడి ని స్థానిక భక్తులు పుంజాల నందంగౌడ్. విగ్రహాలను పుప్పల క్రిష్ణ గురు స్వామి, పల్లకి ని గిరివర్ధన్, అభిషేక విగ్రహాన్ని పుంజాల శ్రీనివాస్ గౌడ్ లు ఇప్పిస్తున్నారన్నారు. గౌడ సంఘం నాయకులు కుక్కునూరి శ్రీనివాస్ గౌడ్ పుంజాల హరిచరణ్ గౌడ్ లు అన్నదానం చేస్తున్నారన్నారు. వార్సింగ్ కు చెందిన జై శాంభవి భక్త సమాజం కు చెందిన నర్సింగ్ రావు గురుస్వామి ఆధ్వర్యంలో భజనలు ఉంటాయన్నారు. సీహెచ్ క్రిష్ణ 17వ పడి సం దర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బుద్వేల్ లో జరిగే శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి బుద్వేల్ పరిసర బస్తీలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు.



### సౌతాఫ్రికాపై మూడో వన్డేలో

# భారత్ ఘన విజయం

సిరీస్ కైవసం

సౌతాఫ్రికాతో వన్డే సిరీస్‌ను భారత్ ఘనంగా ముగించింది. శనివారం విశాఖపట్టణం వేదికగా జరిగిన మూడో వన్డేలో టీమ్ఇండియా 9 వికెట్ల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది. సౌతాఫ్రికా నిర్దేశించిన 271 పరుగుల లక్ష్యాన్ని భారత్ 39.1 ఓవర్లలో 1 వికెట్ కోల్పోయి ఛేదించింది. ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (116 పరుగులు) సెంచరీతో అదరగొట్టాడు. స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ (75 పరుగులు), విరాట్ కోహ్లీ (65 పరుగులు) రాణించడంతో భారత్ అలవోకగా విజయం సాధించింది. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ను భారత్ 2-1 తేడాతో దక్కించుకుంది.

# కేంద్ర విత్తన చట్టం ముసాయిదా 2025లో మార్పులు అవసరం

## వ్యవసాయ వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య

రాజేంద్రనగర్, డిసెంబరు 6 (నమస్తే ఉదయం) : భారత ప్రభుత్వం నూతన విత్తన చట్టం ముసాయిదా 2025 రైతాంగ ప్రయోజనాలను కాపాడే విధంగా లేదనే భావన వ్యక్తమవుతోంది. వ్యవసాయం, రైతు సంక్షేమ బాధ్యత రాజ్యాంగ పరంగా పూర్తిగా రాష్ట్రాలది అయినందున ఈ చట్టం ద్వారా రాష్ట్రాల అధికారాలను , హక్కులను హరించే విధంగా ఉందనే మరో అభిప్రాయం వెల్లువెత్తుతుంది. ఈ నేపథ్యంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో రైతు నాయకులు, అధికారులు, శాస్త్రవేత్తలతో ఈ చట్టంలోని వివిధ అంశాలపై మేధోమధనం చేసి తిరిగి రాష్ట్ర స్థాయిలో ఒక విస్తృత సంప్రదిపుల సమావేశంలో ఈ చట్టంలో పొందుపరచిన అంశాల వారీగా కూలంకశంగా నవంబర్ 28వ తేదీన విశ్వవిద్యాలయంలో చర్చించడం జరిగిందని వర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రితో పాటు వ్యవసాయ, ఉద్యాన శాఖల ఉన్నతధికారులు, ఉ మ్మడి రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖామాత్యులు వడ్డే శోభనాద్రీశ్వరరావు , వివిధ రైతు సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు , విత్తన పరిశ్రమ ప్రతినిధులు, శాస్త్రవేత్తలు పాల్గొని పలు సవరణలు, అదనపు ప్రతిపాదనలు పరిగణలోకి తీసుకోవలసినదిగా సిఫారసు చేశారని గుర్తు చేశారు.

నూతన విత్తన చట్టంలో ప్రతిపాదించిన సవరణలు మరియు సిఫార్సులు :

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన విత్తన చట్టం ముసాయిదా -2025ను ఒక మోడల్ చట్టంగా తయారుచేసి వివిధ రాష్ట్రాలకు పంపినట్లైతే, ఆయా రాష్ట్రాలు వారి వారి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేసుకొని రాష్ట్రాల వారీగా చట్టాలు చేసే అవకాశం కల్పించాలి.

ఒకవేళ కేంద్ర ప్రభుత్వం ఈ విత్తన చట్టం బిల్లునే తీసుకు రావాలనుకుంటే రాజ్యాంగ పరంగా రాష్ట్రాలకు సంక్రమించిన హక్కులను, అధికారాలను హరించకుండా ఉండాలి.

విత్తన చట్ట ముసాయిదా - 2025లోని

3. సెక్షన్ 13 లో పొందుపరచిన నిబంధన:

ప్రతి పంట విత్తన రకం రైతులకు అమ్మే ముందు తప్పనిసరిగా కేంద్ర విత్తన కమిటీ ద్వారా నమోదు (రిజిస్ట్రేషన్) చేసుకోవాలి.

సిఫార్సు చేయబడిన సవరణ:

ఒక రాష్ట్రంలో విత్తన రకాన్ని రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే కేంద్ర విత్తన కమిటీ ద్వారానే అనుమతి తీసుకోవాలి. కావున ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వానికి కూడా అధికారాలు ఉండేలా నిబంధనలను సవరించాలి.

4. సెక్షన్ 16 (1)లో పొందుపరచిన నిబంధన:

కొత్త రకం రిజిస్ట్రేషన్ పరిశీలించే విధానంలో ఆ రకం యొక్క దిగుబడి, ఇతర గుణగణాలు పరీక్షించడానికి కేంద్ర విత్తన కమిటీ ద్వారా ఐసిఏఆర్, రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు ఇతర సంస్థల ద్వారా పరిశీలించబడిన తర్వాత నిర్దేశించిన ప్రమాణాలను కలిగి ఉంటే మాత్రమే రిజిస్ట్రేషన్ చేయబడుతుంది.

సిఫార్సు చేయబడిన సవరణ:

రిజిస్ట్రేషన్ కోసం ఇతర సంస్థలు ప్రతిపాదించిన రకాలను, ఆ సంస్థలతో పాటు %×జూ=% మరియు రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాలలో కనీసం ఒక పంటకాలం తప్పని సరిగా పరీక్షించాలనే నిబంధన ఉండాలి.

5. సెక్షన్ 17 (3)లో పొందుపరచిన నిబంధన:

ప్రతి విత్తన ఉత్పత్తిదారుడు మరియు విత్తన శుద్ధి కేంద్రం, సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా ప్రమాణాలు పాటిస్తేనే రిజిస్ట్రేషన్ చేయబడి విత్తన ఉత్పత్తికి మరియు అమ్మకానికి అర్హత ఉంటుంది.

సిఫార్సు చేయబడిన సవరణ:

ప్రతి విత్తనోత్పత్తిదారుడు రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే తప్పనిసరిగా బి.ఎస్.సి (వ్యవసాయం) లేదా డిప్లొమా (వ్యవసాయం) లేదా విత్తనోత్పత్తిపై ప్రభుత్వ రంగ సంస్థ ద్వారా సర్టిఫికేట్ కోర్సు చేయడం ఒక అర్హతగా నిర్దేశించాలి.

6. సెక్షన్ 18 (1)లో పొందుపరచిన నిబంధన:

విత్తన డీలరు మరియు డిస్ట్రిబ్యూటర్ కూడా నియమనిబంధనలకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటేనే



ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య

విత్తనాల విక్రయం చేపట్టాలి.

సిఫార్సు చేయబడిన సవరణ:

విత్తన డీలర్లు మరియు డిస్ట్రిబ్యూటర్లు విత్తనాలను విక్రయించాలంటే కనీసం బి.ఎస్.సి (వ్యవసాయం) లేదా డిప్లొమా (వ్యవసాయం) లేదా విత్తనోత్పత్తిపై ప్రభుత్వ రంగ సంస్థ ద్వారా సర్టిఫికేట్ కోర్సు చేయడం ఒక అర్హతగా నిర్దేశించాలి.

7. సెక్షన్ 21 (14)లో పొందుపరచిన నిబంధన:

ఏదైనా ఒక రకం విత్తనాలను అమ్మే ముందు ఆ రకం నమోదు (రిజిస్ట్రేషన్) కాబడి, భారత విత్తన ధృవీకరణ గుణగణాలు కలిగి, విత్తన సంచి పై ఆ రకం యొక్క పూర్తి సమాచారం మరియు కేంద్ర ప్రభుత్వ అనుసరణ పోర్టల్ నుంచి పొందిన క్యూఆర్ కోడ్ ద్వారా పొందు పరచాలి.

క్యూఆర్ కోడ్లో విత్తన ధృవీకరణ సంస్థ పత్రం లేదా స్వీయ ధృవీకరణ సమాచారం పొందుపరిచినప్పుడు మాత్రమే విత్తనాలు విక్రయానికి అర్హత కలిగి ఉంటాయి.

సిఫార్సు చేయబడిన సవరణ:

అన్ని రకాల విత్తనాలను రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేస్తున్నప్పటికీ గత విత్తన చట్టం మాదిరిగానే స్వీయ ధృవీకరణకు కూడా అనుమతి ఉంది. ఈ కారణం చేతనే నకిలీ మరియు నాసిరకం విత్తనాలు రైతులకు చేరడం తద్వారా నష్టం జరుగుచున్నది. కావున అన్ని రకాల విత్తనాలను రైతులకు విక్రయించే ముందు ఆయా పంటల విత్తనాలను తప్పనిసరిగా ఏదైనా ప్రభుత్వ రంగ సంస్థ (విత్తన ధృవీకరణ సంస్థ /ఐసిఎఆర్/ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం) పరీక్షించేలా నిబంధన చేర్చి, తప్పని సరిగా సర్టిఫికేషన్ చేసేలా నిబంధనలను పొందుపరచాలి.

8. సెక్షన్ 22:

ఏదైనా ఒక పంట రకం యొక్క విత్తనాల ధరలు అసాధారణంగా పెంచడం గాని అధిక లాభార్జన కోసం కృత్రిమ కొరత సృష్టించడం గాని చేస్తే కేంద్ర ప్రభుత్వం అలాంటి ఆపత్కర పరిస్థితిలో జోక్యం చేసుకొని చర్యలు చేపట్టే అధికారం ఉంది.

సిఫార్సు చేయబడిన సవరణ:

అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే విత్తన ధరలను నియంత్రించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంది. అయితే విత్తన ధరల్లో హెచ్చుతగ్గులు ప్రతి ఏటా రైతులను ప్రభావితం చేస్తాయి. కావున రైతాంగం అవసరాల మేరకు మరియు పరిస్థితులకు అనుగుణంగా విత్తన సరఫరా మరియు ధరల నియంత్రణ పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానికి అధికారాలు ఉండే విధంగా సవరణ అవసరం.

9. సెక్షన్ 33 (సి)లో పొందుపరచిన నిబంధన:

ఇతర దేశాల నుంచి విత్తనాలు దిగుమతి చేసుకోవడానికి సంబంధిత దేశంలో ధృవీకరింపబడిన మరియు క్షేత్ర పరీక్షల వివరాలు పొందుపరిస్తే ఆ విత్తనాలను దిగుమతి చేసుకోనే అవకాశం పొందుపరచడమైనది.

సిఫార్సు చేయబడిన సవరణ:

ఇతర దేశాలలో చేపట్టిన క్షేత్ర పరీక్షలు మరియు సర్టిఫికేషన్ ఆధారంగా మన దేశంలో ఒక రకం యొక్క విత్తనాలు దిగుమతి అయినప్పుడు ఆ రకం మన దేశ పరిస్థితులకు అనుకూలం కానప్పుడు రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది. కావున ఇతర దేశాల నుంచి విత్తనాలు దిగుమతి అయిన తర్వాత ఎక్కడైతే ఆ విత్తనాలు మార్కెట్ చేయబడతాయో రైతులకు విక్రయించే ముందు ఆయా విత్తనాలను ఆ ప్రాంతంలో కనీసం రెండు సంవత్సరాలు (%×జూ=%) లేదా (%ూఖ%) లలో పరీక్షింపబడేలా చట్ట సవరణలు చేపట్టాలి.

10. సెక్షన్ 34లో పొందుపరచిన నిబంధన:

విత్తన రకాలు నమోదు చేయకుండా, నాణ్యత లోపం మరియు నాసిరకం విత్తనాలను అమ్మితే రూ.50వేల నుంచి రూ.30 లక్షల వరకు జరిమానా విధించడంతో పాటు మూడేళ్ళ జైలు శిక్ష విధించేలా చట్టంలో నిబంధనలను పొందుపరచడం జరిగింది.

సిఫార్సు చేయబడిన సవరణ:

లైసెన్స్ రద్దు చేస్తూ, సంబంధిత ఉత్పత్తి మరియు విక్రయదారుడు ఎలాంటి విత్తనోత్పత్తి మరియు విక్రయాలు చేయకుండా కనీసం 5 సంవత్సరాలు నిషేధించాలనే నిబంధనను ఈ సెక్షన్లో పొందుపరచాలి.

కేంద్ర విత్తన చట్టం ముసాయిదాలో అదనంగా పొందుపరచాల్సిన సెక్షన్లు

11. నకిలీ లేదా నాసిరకం విత్తనాల వల్ల రైతులకు పరిహారం కల్పించే ప్రత్యేక నిబంధన:

నాసిరకం విత్తనాల వల్ల నష్టపోయే రైతులకు పరిహారం అందించే వ్యవస్థ ఈ చట్టంలో ఎక్కడా పొందు పరచలేదు. గత రెండు దశాబ్దాలుగా రైతాంగం విత్తన చట్టం గురించి ప్రధానంగా ఎదురుచూస్తున్నది. నకిలీ విత్తనాల ద్వారా నష్టపోయినప్పుడు పరిహారం చెల్లించే చట్టం ఉండాలి, కానీ అలాంటి సదుపాయం ఈ చట్టంలో పూర్తిగా లోపించింది. కావున ఈ చట్టంలో ఒక అదనపు సెక్షన్ను జోడించి నకిలీ విత్తనాల ద్వారా నష్టం వచ్చినప్పుడు ఆయా పంటలలో గరిష్టంగా వచ్చే దిగుబడికి సమానంగా నష్ట పరిహారం 60 రోజులలో చెల్లించే విధంగా స్పష్టమైన నిబంధన ఈ చట్టంలో చేర్చాలి.

12. విత్తన ఉత్పత్తి చేసే రైతులు కోసం ప్రత్యేక నిబంధన:

విత్తన ఉత్పత్తి అత్యంత నైపుణ్యంతో కూడిన పని. ఇందులో ఎక్కువ సాగు ఖర్చు మరియు కఠినమైన నాణ్యత ప్రమాణాలు ఉంటాయి. కానీ కేంద్రప్రభుత్వం ప్రతిపాదించిన విత్తన చట్టం ముసాయిదా- 2025 లో విత్తన ఉత్పత్తి రైతాంగానికి సంబంధించి ఎలాంటి సెక్షన్లు లేకపోవడం దురదృష్టకరం. కావున విత్తన ఉత్పత్తిలో పాల్గొనే రైతులకు చట్టపరమైన రక్షణ ఉండేలా ప్రత్యేక నిబంధనలను ఏర్పరచాలి.

కావున

ఎ) విత్తనోత్పత్తి చేసే రైతులు, విత్తన కంపెనీ మరియు వ్యవసాయ శాఖల మధ్య త్రిముఖ ఒప్పందం ఉండాలి.

బి) విత్తనోత్పత్తి చేసే రైతులకు కంపెనీ ద్వారా ఆ పంటకు భీమా సౌకర్యంతో పాటు విత్తన రైతుకు కూడా జీవిత భీమా కల్పించాలి.

సి) విత్తన రైతాంగానికి మరియు విత్తన కంపెనీకి సమస్యగా తయారైన మధ్యదారీ వ్యవస్థ (ఆర్గనైజర్ వ్యవస్థ) ను పూర్తిగా నిషేధించాలి.

డి) విత్తన రైతు ద్వారా వచ్చిన విత్తన దిగుబడిని విత్తన కంపెనీలు అంగీకరించిన ధరతో పూర్తిగా కొనుగోలు చేయాలి.

13. విత్తన కంపెనీలకు లైసెన్స్ జారీ చేసే విధానం పై ప్రత్యేక నిబంధన:

లైసెన్స్ ఇచ్చే కమిటీలో తప్పనిసరిగా భారత వ్యవసాయ పరిశోధనా మండలి (%×జూ=%) లేదా సంబంధిత రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తను నియమించాలి.

విత్తన కంపెనీల ఏర్పాటు లైసెన్స్ కొరకు తప్పనిసరిగా ఒక పరిశోధన విభాగం మరియు 5-10 ఎకరాల పరిశోధన క్షేత్రం ఉండాలి.

విత్తన కంపెనీ లైసెన్స్ జారీలో వ్యవసాయ శాస్త్రంలో యుజి / పిజి / పిహెచ్.డి చేసిన అభ్యర్థులకు ప్రత్యేక కోటా ఉండాలి

నూతనంగా ఏర్పాటు చేసిన విత్తన కంపెనీ, స్వపరాగ సంపర్కం జరిగే పంటలలో విత్తన రకం రిజిస్ట్రేషన్కు కంపెనీ ఏర్పాటు చేసిన తర్వాత కనీసం 8 నుండి 10 సంవత్సరాల కాల వ్యవధి, అదే హైబ్రిడ్ అయితే కనీసం 3 సంవత్సరాల కాల వ్యవధి ఉండేలా ఒక నిబంధనను చేర్చాలి.

పైన పేర్కొన్న సవరణలను మరియు అధనపు సెక్షన్లను కేంద్రం ప్రతిపాదించిన విత్తన చట్టం ముసాయిదా 2025లో చేర్చినట్లైతే రైతు ప్రయోజనాలను మరియు విత్తన కంపెనీల అభివృద్ధికి కూడా దోహదం చేస్తుంది. కావున కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ఈ విత్తన చట్టం ముసాయిదా 2025 పై డిసెంబర్ 11, 2025 లోపు ప్రజాభిప్రాయం కోరిన నేపథ్యంలో ప్రతి రైతు ఈ ముసాయిదా చట్టాన్ని (https://agriwelfare.gov.in) వెబ్సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకుని, పరిశీలించి పైన వివరించిన సవరణలతోపాటు ఇతర అభిప్రాయాలను jsseeds-agri@gov.in అనే ఈమేయిల్ ఐడి కి పంపగలరని విశ్వవిద్యాలయం రాష్ట్ర రైతాంగాన్ని కోరుతున్నది.

# తల్లిదండ్రుల స్మరణలో.. సేవా తర్పణం

### దిగ్విజయంగా 25వ వారం అన్నసమారాధన

### 125 మందికి కంటి పరీక్షలు.. 900 మందికి అన్నదానం

### సేవలో ఉన్న సంతృప్తి ఎందులోనూ లేదు: రాహుల్ ప్రదీప్



కూకట్పల్లి, డిసెంబర్ 6 (నమస్తే ఉదయం) జన్మనిచ్చిన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆకలిగొన్న వారికి అన్నం పెట్టడం, చూపు మందగించిన వారికి వెలుగునివ్వడం ఎంతో సంతృప్తినిస్తోందని, అమ్మానాన్నల పేరుతో చేస్తున్న ఈ సేవలో ఉన్న ఆనందం మరెందులోనూ లేదని మైత్రి కన్స్ట్రక్షన్స్ ఎండీ, సీనియర్ జర్నలిస్ట్ దాసరి రాహుల్ ప్రదీప్ పేర్కొన్నారు. తల్లిదండ్రులు కీ.శే. దాసరి శ్రీనివాస్ రావు, ప్రసన్న జ్ఞాపకార్థం ఆయన చేపట్టిన సేవా యజ్ఞం శనివారంతో 25వ వారానికి చేరుకుంది. కూకట్పల్లి కేపీహెచ్బీ భాగ్యనగర్ కాలనీలోని జేసీ బ్రదర్స్ వెనుక ఉన్న ప్రాంగణంలో నిర్వహించిన 25వ వారం అన్నసమారాధన, ఉచిత కంటి వైద్య శిబిరం దిగ్విజయంగా ముగిశాయి. గ్లోబల్ ఐ హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. ఉదయం నుంచి జరిగిన ఈ శిబిరంలో సుమారు 125 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ తిరుమలరావు, గ్లోబల్ హాస్పిటల్ సెంట్రల్ హెడ్ మాధవి చౌదరి పర్యవేక్షణలోని వైద్య బృందం ప్రజలకు సమగ్ర పరీక్షలు చేసి, దృష్టి లోపాలు, గ్లాకోమా వంటి సమస్యలను గుర్తించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు తగు వైద్య సూచనలు చేశారు. అనంతరం మధ్యాహ్నం జరిగిన అన్నసమారాధన కార్యక్రమంలో దాదాపు 900 మందికి పైగా పాల్గొని భోజనం చేశారు. ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రులను స్మరించుకుంటూ, సాటివారికి సాయపడాలని రాహుల్ ప్రదీప్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. స్థానిక ప్రజలు, వయోజనులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సేవా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

# రాజ్యాంగాన్ని రాసి భారతదేశ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు డా. బిఆర్ అంబేద్కర్

### అంబేద్కర్ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకం:టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



కూకట్ పల్లి, డిసెంబర్ 6 (నమస్తే ఉదయం) స్వయంకృషితో దేశ అత్యున్నత స్థాయికి ఎదిగిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవితం నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కెపిహెచ్బి కాలనీ ఫోర్త్ ఫేస్ లో బాబ్జి ఆధ్వర్యంలో, బోయిన్ పల్లి లో దండుగుల యాదగిరి ఆధ్వర్యంలో ఉన్న ఆయన విగ్రహానికి రమేష్ స్థానిక నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏమీ లేని స్థాయి నుంచి దేశఅత్యున్నత స్థాయికి ఎదగడం అంటే సామాన్య విషయం కాదని అలాంటి వ్యక్తి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఎదగాలన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రాసి భారత ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, బోయిన్ పల్లి డివిజన్ ప్రెసిడెంట్ మల్లికార్జున యాదవ్, అప్పారావు, శివ చౌదరి, నలినీకాంత్, శ్రీరాములు, రాజు ముదిరాజ్, మార్కెట్ డైరెక్టర్ రాజేందర్, అస్లాం సోఫీ, షహెన్షా, గౌస్ ,అక్రమ్, అస్లాం పాషా, రజిత, సంధ్య, కల్పన, సభ తదితరులు పాల్గొన్నారు.




# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి


### రాజ్యాంగ కర్తకు ఘన నివాళులు అర్పించిన ఎర్రబెల్లి సతీష్ రావు

కూకట్ పల్లి, డిసెంబర్ 6 (నమస్తే ఉదయం) భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో గల మహంకాళి నగర్ చౌరస్తా, ఇందిరా హిల్స్, పిజెఆర్ నగర్, జన్మభూమి కాలనీ, దత్తాత్రేయ కాలనీలలో గల అంబేద్కర్ విగ్రహాలకు శేరిలింగంపల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి సతీష్ రావు మాట్లాడుతూ ఆర్థికవేత్త, న్యాయకోవిదుడు, రాజనీతిజ్ఞుడు, అంటరానితనం వివక్షలపై అలుపెరుగని పోరు చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించి భారతదేశాన్ని ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రామ స్వామి, రాములు గౌడ్, వెంకటేష్, జగదీష్, ఖాజా, సమ్మద్, రాము, రాజు, కుమార్, కళ్యాణ్, ధనరాజ్, రహీం, దేవి, లక్ష్మి, బి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


# దేశంలోని తాడిత, పీడిత వర్గాల ప్రజల కోసం కొన ఊపిరి వరకు శ్రమించిన మహనీయులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నమస్కరిస్తున్న రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ దేశాల భూపాల్



అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న శాసన మండలి మాజీ చైర్మన్ కె స్వామి గౌడ్



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ పి అర్చన జయప్రకాష్

### రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ దేశాల భూపాల్

బుద్వేల్, డిసెంబరు 6 (నమస్తే ఉదయం) : దేశంలోని తాడిత పీడిత వర్గాల ప్రజలకు హక్కుల కల్పించడానికి జీవితాంతం శ్రమించిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ దేశాల భూపాల్ అన్నారు. రాజ్యాంగ నిర్మాత, భారతర్న బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం రాజేంద్రనగర్ లో జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజేంద్రనగర్ లో జరిగిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో శాసనమండలి మాజీ చైర్మన్ కె స్వామిగౌడ్,



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

కార్పొరేటర్ లు పి.అర్చన జయప్రకాశ్, తోకల శ్రీనివాస్ రెడ్డి, బీఅర్ఎస్ రాజేం ద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పి. కార్తీక్ రెడ్డి, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు వనం నర్సింహ్మా మాదిగ, రాష్ట్ర ఉపాద్యక్షులు క్యాసారం శంకర్ రావు మాదిగ, మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు పోతురాజు యాదయ్య మాదిగ, బీఆర్ఎస్ రాజేంద్రనగర్ డివిజన్ ఆధ్యక్షులు పి.ధర్మారెడ్డి, అక్కెం రాఘవేందర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పలుగుచెరువు మహేశ్, పి.జీవన్ దాస్, బీజేపీ గోల్కొండ గోషామహల్ జిల్లా ఇంచార్జి వై.శ్రీధర్, రాజేంద్రనగర్ నియోజకవర్గం కన్వీనర్ పి.మల్లేశ్ యాదవ్, నవజ్యోతి యూత్ క్లబ్ అధ్యక్షుడు మంగలారం శ్రీనివాస్. దళిత పెద్దలు డాక్టర్ వి.శ్రీరాములు. కనకమామిడి జంగయ్య, దాసరి రమేశ్, మంత్రి చంద్రశేఖర్, జాలిగం చిత్తారి, కె ఎస్ దయానంద్, పంబాల రాజు, పచ్చ నర్సింగ్ రావు, పత్యార నర్సింహ్మా, అనుముల జాన్ పాల్, గొడుగు సంజీవ, లక్ష్మీరాజ్, సరికొండ దుర్గేశ్, అప్పారెడ్డి గూడెం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం కేవలం ఒక గ్రంథం కాదు

## పతి భారతీయునికి సమాన హక్కులు, స్వేచ్ఛ, గౌరవం ఇచ్చే జీవన విధానం:డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 06(నమస్తే ఉదయం): భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జనగామ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రాజ్యాంగ ప్రతిజ్ఞా నిర్వహించారు.ఈ కార్యక్రమం జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్ , జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి అధ్యక్షతన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్ మాట్లాడుతూ, “డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగం కేవలం ఒక గ్రంథం కాదు%‌ా% ప్రతి భారతీయునికి సమాన హక్కులు, స్వేచ్ఛ, గౌరవం ఇచ్చే జీవన విధానం” అని పేర్కొన్నారు. అంబేద్కర్ గారి ఆలోచనలు, విలువలు ఈరోజు కూడా దేశాన్ని ముందుకు నడిపే శక్తిగా నిలుస్తున్నాయని అన్నారు. సమాజంలోని బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పునరుద్ఘాటించారు. నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారు మాట్లాడుతూ, “సామాజిక న్యాయం, సమానత్వం, దళిత%-%బహుజన అభివృద్ధి కోసం అంబేద్కర్ గారు చేసిన పోరాటం కాంగ్రెస్ పార్టీ ఆత్మలో భాగం. వారి ఆశయాలను పరిరక్షించడం మా బాధ్యత” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ చైర్మన్ బనుక శివ రాజ్ యాదవ్, పీసీసీ సభ్యులు డాక్టర్ లకావత్ లక్ష్మీ నారాయణ నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రమల సుధాకర్ మాజీ మున్సిపల్ చైర్మన్ వేమల్ల సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంగాల కళ్యాణి, డాక్టర్ రాజమౌళి,సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకర శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర మైనారిటీ నాయకులు జమాల్ షరీఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధికార ప్రతినిధి మేడ శ్రీనివాస్, అనుబంధ సంఘాల అధ్యక్షులు మహిళా సంఘం అధ్యక్షులు జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిర బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు లోక్కుంట్ల ప్రవీణ్, ఉడత రవి యాదవ్, మైనార్టీ సెల్ జాఫర్ షరీఫ్, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల సమ్మయ్య, డీసీసీ ప్రధాన కార్యదర్శి వంగాల మల్లారెడ్డి, ఆలేటి సిద్దిరాములు, సీనియర్ నాయకులు కొత్త కరుణాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మహమ్మద్ అన్వర్, గాదేపాక రామ చందర్‌తాజా మాజీ కౌన్సిలర్లు బొట్ల శ్రీనివాస్, ముస్త్యాల చందర్, డిసిసి అధికార ప్రతినిధి వేముల మల్లేష్ చిర్రా హన్మంత రెడ్డి, బృంగి భాస్కర్, ఏఎంసి డైరెక్టర్ బోట్ల నర్సింగ రావు, కిసాన్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మోటె శ్రీను, దిశ సభ్యుడు బక్క శ్రీను, కురుమ సంఘం నాయకులు జాయ మల్లేశం, పట్టణ వార్డు అధ్యక్షులు మచ్చ ప్రవీణ్, బోరెల్లి సిద్ధులు,కమాలుద్దీన్, సంజీవ రెడ్డి, భూష పర్వతాలు, ఉల్లెంగుల మధు,అర్జుల సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జొన్నల కిష్టయ్య , కొయ్యడ రాజు, సుంకరి హరీష్, మహిళ కాంగ్రెస్ నాయకురాలు వేమల్ల పద్మ, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు జక్కుల అనిత, జిల్లా వైస్ ప్రెసిడెంట్ మున్నీ బేగం, పట్టణ అధ్యక్షురాలు శ్రీలత, వార్డు అధ్యక్షురాలు నవనీత, అనిత, జోయల్, జనగామ మండల నాయకులు చిర్రా సత్యనారాయణరెడ్డి,కాముని శ్రీనివాస్, కట్ట కృష్ణ, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.


రాజ్యాంగ జ్ఞాన ప్రతిజ్ఞ చేపిస్తున్న డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి



## భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేడ్కర్ ఆశయాలు కొనసాగిద్దాం

### టిఎస్ఏవైఎస్ ఆధ్వర్యంలో జనగామలో అంబేడ్కర్ విగ్రహానికి ఘన నివాళులు

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 06 (నమస్తే ఉదయం) : ప్రపంచ విజ్ఞాని, ఆధునిక భారత రాజ్యాంగ పితామహుడు, భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిద్దా మని తెలంగాణ రాష్ట్ర అంబేడ్కర్ యువజన సంఘం (టిఎస్ఏవైఎస్) నాయకులు పి.జితేందర్, జె. ఉపేందర్ పిలుపునిచ్చారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అంబేడ్కర్ యువజన సంఘం (టిఎస్ఏవైఎస్) రాష్ట్ర కార్యదర్శి పి.జితేందర్, యాదాద్రి జోన్ కో ఆర్డినేటర్ జె.ఉపేందర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి ఆధునిక భారత రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ప్రపంచ విజ్ఞాని, ఆధునిక భారత రాజ్యాంగ పితామహుడు, భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిద్దా మని భారత సమాజానికి పిలుపు నిచ్చారు. పాలకులు రాజ్యాంగంలోని అన్ని సంక్షేమ ఫలాలను దేశ ప్రజలకు అందకుండా పాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. పాలకుల అసమర్థతను ఎక్కడికక్కడ ప్రశ్నించాల్సిన బాధ్యత యువత పై ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పాలకుల అవినీతిని, అసమర్థతను ప్రశ్నిస్తూనే ప్రజలను చైతన్యం చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.వి ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు మహేష్, అరుణ్, సంతోష్, విష్ణువు, మహేష్, సిద్దూ, మహేష్, అభిలాష్, విష్ణువర్ధన్, సంజయ్, ఆకాష్, అరవింద్,చందు, కార్తీక్, మధన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి

### గువ్వలదిన్నె గ్రామంలో

### పూలమాలలు వేసి నివాళులు అర్పించినాయకులు

### కేటీ దొడ్డి మండల ఎం ఆర్ పి ఎస్ ఇంచార్జి గువ్వలదిన్నె జంబయ్యమాదిగ

### కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ రెడ్డి,వెంకటేష్ గౌడ్

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 6(నమస్తే ఉదయం) జోగులాంబ గద్వాల కేటి దొడ్డి మండల%శీ% గువ్వలదిన్నె గ్రామంలో అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా సీనియర్ నాయకులు గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల ఈరోజు ఎన్నికలుజరుగుతున్నాయని,రాజ్యాంగంలోపొందుపరిచిన హక్కులు,చట్టాల వల్ల భారతదేశఅభివృద్ధికి పునాదిగా నిలబెడుతుందని అన్నారు.అంబేద్కర్ ఆశయా లను ఆలోచన విధానాలను కొనసా గించినప్పుడే అంబేద్కర్ కు మనమిచ్చే ఘనమైననివాళులుఅనిఅన్నారు.గ్రామంలోని ప్రజలంతా కుల మతాలకు అతీ తంగా కలిసిమెలిసి అన్నదమ్ముల వలె ఉంటూ అందరికీ ఆదర్శంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో గువ్వలదిన్నెగ్రామఅధ్యక్షులుమాషప్ప,సి నరసింహులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమంతు, నరసింహులు, మహాదేవ్,సి వీరేష్ ఎం ఆర్ పి ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ లో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బీ ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

## అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకు వెళ్ళాలి: పి కార్తీక్ రెడ్డి

బుద్వేల్, డిసెంబరు 6(నమస్తే ఉదయం) : భారతరత్న డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ఈనాటి యువతరంపై ఉందని బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రాజేంద్రనగర్ లోని ఆయన విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సూచించిన మార్గంలో నేడు యువత పయనించాలన్నారు. ప్రతి ఒక్కరు చదువుకోవాలని, చైతన్యం కావాలని, అభివృద్ధి పొందాలని సూచించారు. రాజ్యాంగం ద్వారా తమకు దక్కాల్సిన హక్కుల సాధన కోసం అవసరమైతే ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ పి అర్చన జయప్రకాష్ , నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి , కొలను సుభాష్ రెడ్డి, అక్కెం రాఘవేంద్ర యాదవ్, ఎడ్లకాడి సూర్యం, జాలిగం చిత్తారి, వీళ్ళ పల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల విధులు చాలా కీలకం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 06(నమస్తే ఉదయం): గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ లో భాగం గా లింఘాల ఘనపుర్ మండలం బండ్ల గూడెం రైతు వేదిక లో పి ఓ లకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని శనివారం జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించి... పలు అంశాల మీద పి ఓ లకు కలిగిన అవగాహన ను కలెక్టర్ స్వయం గా ప్రశ్న లు అడిగి పరీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...రీపోలింగ్ కి ఆస్కారం ఇవ్వకుండా... ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ అన్నారు.ఎన్నికల విధులు చాలా కీలకమైనదని... ప్రతీ అంశం పైన క్షుణ్ణం గా అవగాహన కల్పించుకొని...విధులను నిర్వర్తించాలన్నారు.ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి సేకరించడం, అంత సామాగ్రి సరిగా ఉందో లేదో ఎలా సరిచూసుకోవడం, ఓటర్ లిస్ట్, బ్యాలెట్ పేపర్స్ చెక్ చేసుకోవడం , బ్యాలెట్ బాక్స్ ఎలా సీల్ చేయాలి,ఛాలెంజ్ ఓటు, టెండర్ ఓటు, బ్యాలెట్ పేపర్స్ ఇవ్వడం, పిఓ డైరీ నింపడం, అన్ని ఫార్మ్స్ ఎలా నింపాలి, ఏజెంట్స్ సిగ్నేచర్ ఎక్కడ తీసుకోవాలి, పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బ్యాక్ సీలింగ్, ఓట్స్ కౌంటింగ్ , ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహణ , సర్పంచ్, ఉపసర్పంచ్ నియామక పత్రాలు ఇవ్వడం తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు.మాస్టర్ ట్రైనర్స్ కోటి, శ్యామ్ మోహన్, రాఘువులు, హరి ప్రసాద్, రాజ శంకర్ పోలింగ్ ముందు రోజు నుండి కౌంటింగ్ వరకు పి ఓ ల కార్యాచరణ, విధులు, బాధ్యత లు తీసుకోవలిసిన జాగ్రత్త లను పవర్ పాయింట్ ప్రసెంటేషన్ ద్వారా వివరించారు.ఈ కార్యక్రమం లో మండల తహసీల్దార్, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.


సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్..

## డివిజన్‌లో పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయిస్తా..

### రాజ్ జితేంద్రనాథ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) డిసెంబర్ 06 ( నమస్తే ఉదయం ) అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ బాలాజీ ఎంక్లేవ్ వెంకటేశ్వర కాలనీ లో పలు సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... బాలాజీ ఎంక్లేవ్ వెంకటేశ్వర కాలనీ లో దాదాపు 35 లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులను ప్రారంభించామని చెప్పారు. నిలిచిపోయిన పెండింగ్లో ఉన్న మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేయిస్తానని కాలనీ వాసులకు ఆయన హామీ ఇచ్చారు. అనంతరం కాలనీ వాసులతో కలిసి కాలనీ లో ఉన్న పార్కును సందర్శించారు ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ పి.సత్యనారాయణ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రాజిరెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, రాజేందర్ రెడ్డి ,అను, మమత, రజిత కాంగ్రెస్ నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, వెంకటేష్, దేవేందర్, లడ్డు, స్వామితో పాటు స్థానికులు పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


నగరంలోని ఖులీకుత్ షా స్టేడియంలో జరిగిన కబడ్డీ చాంపియన్షిప్ పోటీలలో అత్తాపూర్ పాండురంగానగర్ లోని భానోధయ హై స్కూల్ విద్యార్థినీలు ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుచుకున్నారు. వారిని శనివారం పాఠశాల కరస్పాండెంట్ బి. భాస్కర్ అభినందించారు.

- బుద్వేల్, నమస్తే ఉదయం



## ఫ్రిజ్‌లో సిలిండర్ పేలి ఇద్దరు మహిళలకు, ఓ చిన్నారికి గాయాలు

### పరిస్థితి విషమం... కర్నూల్ ఆసుపత్రి కి తరలింపు

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 6(నమస్తే ఉదయం) ఓ ఇంట్లో ఫ్రిజ్ లో వున్న సిలిండర్ పేలి ముగ్గురు గాయపడ్డారు. ఈ ఘటన శనివారం సాయంత్రం ధరూర్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఈఘటనలో ఇద్దరు మహిళలకు, ఒక చిన్నారికి తీవ్ర గాయపడారు. వివరాలిలా ఉన్నాయి. ధరూర్ మండల కేంద్రంలో మూసి ఉన్న షాపులో నుంచి పొగలు వస్తుండటంతో గమనించిన అశ్విని, సునీత అనే మహిళలు మూసి ఉన్న షాపు షెటర్ ను తెరిచారు. భారీ ఎత్తున పొగలు ఎగిసిపడాయి. దీంతో ఇద్దరి మహిళలకు, పదకొండు నెలల బాబు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు గమనించి గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు వైద్యం అందించగా మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూల్ కు తరలించినట్టు వైద్యులు ఫర్హాజ్ తెలిపారు. వైద్యులు వైద్యం అందించి కర్నూల్ ఆసుపత్రికి తరలించారు. ఫ్రిజ్ డోర్ పగిలిపోవడం, అందులో నుండి పొగలు రావడంతో సిలిండర్ పేలినట్టు స్థానికులు చెబుతున్నారు. విషయం తెలుసుకున్న జెడ్పీమాజీ చైర్మన్ సరిత, నడిగడ్డ హక్కుల పోరాట సమితి చైర్మన్ రంజిత్ కుమార్, బుచ్చిబాబు, బీఆర్ఎస్ నాయకులు రాజారెడ్డి గద్వాల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి, వైద్యులకు మెరుగైన చికిత్స అందించాలని సూచించారు.

# రసవత్తరంగా పల్లె పోరు

## ఎవరి ధీమా వారిది!

## పల్లెల్లో పెరిగిన ఎన్నికల వేడి

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్6( నమస్తే ఉదయం)ఓవైపు చలి తీవ్రత పెరుగుతుంటే పంచాయతీ పోరుతో గ్రామాల్లో రాజకీయం వేడెక్కుతోంది. గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు ఓటర్లను తమ వైపు తిప్పుకొనేందుకు ఎత్తులు వేస్తున్నారు. ఒక్క ఓటు కూడా పోనివ్వొద్దని ప్రణాళికలు రచిస్తున్నారు. మొదటి విడత ఎన్నికలు జరిగే గద్వాల, ధరూర్, కేటిదొడ్డి, గట్టు మండలాల్లోని గ్రామాల్లో సర్పంచు, వార్డు సభ్యులకు గుర్తులు కేటాయించారు. అభ్యర్థులు కరపత్రాలు, బ్యాలెట్ నమూనాలు, వారికి కేటాయించిన గుర్తులను చేతబట్టుకొని ఇంటింటికి వెళ్లి ఓటర్ల మద్దతు కూడగట్టే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఆయా కుల సంఘాల పెద్దలను కలుసుకొని ఆశీర్వదించి మద్దతు ఇవ్వాలని, తమను



గెలిపిస్తే గ్రామాభివృద్ధికి పాటుపడతామంటూ హామీలు ఇస్తున్నారు. ఓటర్లను ప్రభావితం చేసే నాయకులకు మందు, విందులు కూడా ఏర్పాటు చేసి వారి మద్దతు కూడగడుతున్నారు. ఇతర ప్రాంతాల్లో ఉండే ఓటర్లను ఫోన్లలో సంప్రదించి పోటీలో ఉన్నానని, తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. దీంతో మొదటి విడత ఎన్నికలు జరిగే 91 గ్రామాల్లో రాజకీయం రోజురోజుకు రసవత్తరంగా మారింది.

### మళ్లీ ఛాన్స్ ఇస్తారా...?

ఈ సారి సర్పంచ్ స్థానానికి గట్టి పోటీ నెలకొన్న నేపథ్యంలో కొత్త మొహాలకు అవకాశం కల్పిస్తా రా...? లేక ఇదివరకు పదవులు అనుభవించిన పాత వారికి అవకాశం కల్పిస్తారా అన్నది అంతుచిక్కడం లేదు. ఇండ్లల్లకు ఎవరు వచ్చి ఓట్లు అడిగినా... కాద నకుండా అబ్బే మా ఓట్లు మీకే అంటూ భరోసా నిచ్చి పంపిస్తున్నారు. నిన్న మొన్నటి వరకు పలాన అభ్యర్థి భర్త, ఆయన టర్ములో బాగా పనులు చేశాడని, అతనికే మా ఓట్లు వేస్తామని కొందరు ఓటర్లు ఓపెన్ అవుతుండగా, ఇంకొందరు మాత్రం ఇంకా మూడు నాలుగు రోజుల సమయం ఉంది కదా అప్పటివరకు చూద్దా మంటూ దాట వేస్తుండగా, మా కులం ఓట్లన్ని మా కులం వాళ్లకు వేసుకుంటామని మరికొందరు చెబుతున్నారు. ఈ విధంగా ఎవరికివారుగా కులం బలగాన్ని చూసి ధైర్యంగా ముందుకు వెళ్తున్నారు. అయితే ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఎక్కువ గా ఓట్లు ఎటు పడితే, వారే సర్పంచ్ లు గా గెలుస్తారన్న మరో ప్రచారం జరుగుతోంది. ఆ సామాజిక వర్గం నుంచి కూడా తమకంటే తమకు అధికంగా ఓట్లు వస్తాయన్న ధీమాతో మరికొందరు అభ్యర్థులు ఉన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం హోమ్ గార్డ్స్ కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు

## రాష్ట్ర పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్

### రాష్ట్ర పోలీసు అకాడమీలో హోమ్ గార్డ్స్ రైసింగ్ డే..





రాజేంద్రనగర్(బండ్లగూడ),డిసెంబర్06(నమస్తే ఉదయం) హోమ్ గార్డ్స్ స్వచ్ఛంద సేవ,ప్రజలకోసం పోలీస్ డిపార్ట్మెంట్ తో కలిసి పని చేస్తున్నారని,వారి సేవలు మరువలేనివని రాష్ట్ర పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ అన్నారు.శనివారం రాజాబహద్దూర్ వెంకటరామిరెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీలో హోమ్ గార్డ్స్ ఆర్గనైజేషన్ 63వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.హోమ్ గార్డ్స్ రైసింగ్ డే ప్రతి సంవత్సరం డిసెంబర్ 6న దేశవ్యాప్తంగా,రాష్ట్ర వ్యాప్తంగా ఈస్వచ్ఛంద సేవకుల ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు.తెలంగాణ పోలీస్ అకాడమీలో హోమ్ గార్డ్స్ రైసింగ్ డే కు ముఖ్యఅతిథిగా అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ ఐపీఎస్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు.అకాడమీ హోమ్ గార్డ్స్ రైసింగ్ డే సందర్భంగా సుదర్శన సెరిమోనియల్ పరేడ్ నిర్వహించారు.ఈ పరేడ్ లో డైరెక్టర్ అభిలాష బిస్త్ ఐపీఎస్ గౌరవ వందనం స్వీకరించారు.ఈ పరేడ్ లో డైరెక్టర్ మాట్లాడుతూ...పోలీస్ కానిస్టేబుల్స్ తో సమానంగా నేర పరిశోధనలోను,ట్రాఫిక్ డ్యూటీలోను,అత్యవసర పరిస్థితుల్లోనూ ఎంతో శ్రమిస్తూ పోలీసులకు,ప్రజలకు మద్దతుగా నిలుస్తున్నారని అభినందనలు తెలిపారు.మేడారం,బోనాలు,గణేష్ ఉత్సవాల్లోనూ,ఎలక్షన్ బందోబస్తులు నిర్వహిస్తూ రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకుంటున్నారని కొనియాడారు.దేశంలోనే తెలంగాణ రాష్ట్రం హోమ్ గార్డ్స్ కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి నెంబర్ వన్ గా నిలిచిందని పేర్కొన్నారు.వారికి ఇచ్చే దినసరి వేతనం రూ.వెయ్యి ఇస్తూ అత్యధికంగా ఇచ్చే రాష్ట్రంగా నిలిచిందని చెప్పారు.ఇతర రాష్ట్రాల్లోనూ విధులు నిర్వహించడంలో తమ సత్తా చాటారని ప్రశంసించారు.ముఖ్యంగా హోమ్ గార్డ్స్ తమ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని కోరారు.ప్రభుత్వం మెడికల్ బెనిఫిట్స్,డబుల్ బెడ్రూమ్స్,మెడికల్ చెకప్ ల కోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతూ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు.తెలంగాణ పోలీస్ అకాడమీలో 50 శాతం మంది ఉద్యోగులు హోమ్ గార్డ్స్ విధులు నిర్వహిస్తూ అకాడమీ అభివృద్ధికి పాటుపడుతున్నారని మెచ్చుకున్నారు.రైజింగ్ డే సందర్భంగా హోమ్ గార్డ్స్ కు స్పోర్ట్స్ లో మెడల్స్ పొందిన విజేతలకు బహుమానాలు,కమెండేషన్లు అందించారు.భవిష్యత్తులో కూడా ఇదే విధంగా విధులు నిర్వహిస్తూ రాష్ట్ర అభివృద్ధికి, అకాడమీ కి మంచి పేరు తేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు డాక్టర్ చేతన,వెంకటేశ్వర్లు, మధుకరస్వామి,శ్రీరామమూర్తి,అసిస్టెంట్ డైరెక్టర్లు వెంకట్రావ్,రమణ,నాగేశ్వరరావు,భరత్,నరహరి,వి శ్రీనివాసరావు,ధనజ,యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమాదేవి,ఏఓ యాదమ్మ,డీఎస్పీలు,అకాడమీ ఔట్డోర్,ఇండోర్,ఆఫీసు సిబ్బంది,హోమ్ గార్డ్స్,ఫ్యామిలీ మెంబెర్స్ పాల్గొన్నారు.



సాయి ఈశ్వర్ చారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ప్రదర్శన చేస్తున్న అఖిల పక్ష పార్టీల జేఏసీ నాయకులు

# బీసీ రిజర్వేషన్ల సాధన కోసం మరణించిన సాయి ఈశ్వర్ చారి కుటుంబానికి అండగా కొవ్వొత్తుల ప్రదర్శన

బుద్వేల్, డిసెంబరు 6 (నమస్తే ఉదయం): బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ఆత్మ బలిదానం చేసుకున్న సాయి ఈశ్వర్ చారికి సంతాపంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం అఖిల పక్ష జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం రాజేంద్రనగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అఖిల పక్ష జేఏసీ నాయకుడు వేముల రామక్రిష్ణ నాయకత్వంలో ఈ కొవ్వొత్తుల ప్రదర్శన జరిగింది. సాయి ఈశ్వర చారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. రాజ్యాంగ సవరణ ద్వారానే బీసీ రిజర్వేషన్లు సాధ్యం అన్నారు. ఈ అంశాన్ని తొమ్మిదో షెడ్యుల్లో చేర్చాలన్నారు. జీవో నెంబరు 9 ఉండగానే జీవో నెంబరు 46 ప్రవేశపెట్టి బీసీలకు అన్యాయం చేశారన్నారు. నిరసన కార్యక్రమంలో అఖిల పక్ష పార్టీలకు చెం దిన నాయకులు వై.శ్రీదర్, కె రఘుగౌడ్, రావుల జంగయ్య, వెంకటేశ్. కె యాదయ్య, వేముల శ్రీనివాస్, మంగలారం శ్రీనివాస్, పంబాల రాజు, కొమిరె గణేశ్, రమేశ్, శంకర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దుతా

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (అల్వాల్ సర్కిల్ ) డిసెంబర్ 06 (నమస్తే ఉదయం):- అల్వాల్ సర్కిల్ పరిధిలోని 135 డివిజన్ వెంకటాపురం మానస సరోవర్ ప్రకాష్ నగర్ మజీద్ ప్రాంతాలలో 19 లక్షల వ్యయంతో కూడిన అంతర్గత రోడ్ల పనులకు స్థానిక కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ తో కలిసి రోడ్డు మరమ్మతులకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అల్వాల్ సర్కిల్ లోని అన్ని డివిజన్లను ఆదర్శవంతమైన డివిజన్లుగా తీర్చిదిద్దుటమే తన ధ్యేయమని చెప్పారు. మల్కాజిగిరి నియోజకవర్గంలోని అన్ని కాలనీలలో నెలకొన్న సమస్యలకు పరిష్కార మార్గం చూపుతానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కానాజిగూడ ప్రకాష్ నగర్ అధ్యక్షులు రామ్ రెడ్డి, సంజీవ్, శ్రీనివాస్, కమలేష్, వెంకటేశ్వరరావు, నాయకులు శ్రీనివాస్, డోలి రమేష్, సయ్యద్ మోసిన్, ప్రభాకర్, జమ్మిదార్, జనార్ధన్, మురళి గౌడ్, లోకేష్, సతీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు మరమ్మతులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి.



# పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటా ప్రచారం

పటాన్ చెరు, డిసెంబర్ 6 (నమస్తే ఉదయం): గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కొత్తపల్లి సర్పంచ్ అభ్యర్థి సూరారం మంజుల సత్తయ్యకి మద్దతుగా బిఆర్ ఎస్ పార్టీ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పటాన్చెరు ఇంచార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి, జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో గడప గడప ప్రచారం నిర్వహించారు. బిఆర్ ఎస్ పార్టీ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అని నేతలు చెప్పారు.ఈ కార్యక్రమం లోగుమ్మడిదల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి,కుమార్ గౌడ్,చిమ్ముల గోవర్ధన్ రెడ్డి,ఆర్సీపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య ,భాస్కర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్,మాదారం మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,బొల్లారం మునిసిపల్ మాజీ కౌన్సిలర్ బీరప్ప యాదవ్,నల్లవల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహేష్,కొత్తపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు , వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆలోచన విధానాలను కొనసాగిస్తాం

## ముల్లి పావని జంగయ్య యాదవ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఘట్కేసర్ సర్కిల్ ) డిసెంబర్ 06 ( నమస్తే ఉదయం): ఘట్కేసర్ సర్కిల్లో అంబేద్కర్ యువజన సంఘం, ప్రబుద్ధ భారత్ అంతర్జాతీయ అద్వర్యంలో డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 69వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ పాల్గొనికి అంబేద్కర్ విగ్రహానికిపులమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిదిని అన్నారు. అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందిని గుర్తు చేశారు. చిన్ననాటి నుంచే తాను ఎదుర్కొన్న సామాజిక అసమానతలను ఎవరూ ఎదుర్కోకూడదని అణగారిన వర్గాలకు అండగా నిలిచారని ఉన్నారు. ఆయన చేపట్టిన కార్యక్రమాలు ఇప్పటికీ చారిత్రాత్మకమైనవన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవలు గుర్తు చేస్తూ భీంరావ్ రాంజీ అంబేద్కర్ డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గా కూడా పిలవబడిన ఒక ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త అన్నారు. ఆయన అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారన్నారు. స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి., లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి డాక్టరేట్ పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించాడని తెలిపారు. న్యాయ, సామాజిక, ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేశాడని చెప్పారు. మొదట్లో న్యాయవాదిగా, అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా పనిచేశాడని వెల్లడించారు . తరువాత భారతదేశ స్వాతంత్ర్యం, పత్రికల ప్రచురణ, దళితుల సామాజిక రాజకీయ హక్కులు, భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేసిన ఘనతఅంబేద్కర్ కే దక్కుతుందన్నారు. 1956 లో బౌద్ధ మతాన్ని స్వీకరించడంతో దళితులు సామూహికంగా బౌద్ధంలోకి మత మార్పిడి చేసుకున్నారని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంతకాలం పదిలంగా ఉంటుందన్నారు.అంటరానితనంపై ఆయన పూరించిన సమరశంఖం నేటికీ ఆగ్రహజ్వాలలు పెల్లుబుకుతూనే ఉందని గుర్తు చేశారు. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు చైర్మన్ సింగి రెడ్డి, మేకలా దాస్ అధ్యక్షుడు, అంబెద్కర్ సంఘం నాయకులు, మీసాల మల్లేష్ ఎమ్ఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు, వేముల మహేష్ గౌడ్ అధ్యక్షుడు, బి బ్లాక్, కాంగ్రెస్ పార్టీ, బండారి శ్రీనివాస్ గౌడ్, అధ్యక్షుడు, బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాలు యాదవ్, కౌన్సిలర్లు కడుపొల్లా మల్లేష్, ఎస్.కె జహంగీర్, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్ , సమన్వయ కమిటీ మాజీ , జేఏసీ కమిటీ చైర్మన్ మారం లక్ష్మ రెడ్డి , డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు , మాజీ బ్యాంకు చైర్మన్ సారా శ్రీనివాస్ గౌడ్ , అంబెద్కర్ సంఘం అధ్యక్షుడు మేకల దాసు , రేసు లక్ష్మి రెడ్డి, మాజీ డైరెక్టర్ నరేష్ గౌడ్ , సత్యనారాయణ, అల్లు కమలాకర్, రాం దాస్, ఇరిటం శ్రీనివాస్ , ఎస్.ఎస్ శ్రీనివాస్ , గడ్డం శ్రీశ్రీనివాస్ , ఇరితం జగదీష్ , రాజేష్, మీసాల అరుణ్ , ఫాయుమ్ , ఎం సునీల్, వి విజయ్, కె నవీన్ కుమార్ యువజన సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# నందిగామ గ్రామంలో కాట సుధా ఇంటింటి ప్రచారం

## ఉంగరం గుర్తుకు ఓటు వేసి విక్రమ్ గౌడ్ ను గెలిపించండి: కాట సుధాశ్రీనివాస్ గౌడ్

పటాన్ చెరు, డిసెంబర్ 6 (నమస్తే ఉదయం): గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో, పటాన్‌చెరు మండలంలోని నందిగామ గ్రామ సర్పంచ్ అభ్యర్థి విక్రమ్ గౌడ్ కి మద్దతుగా, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ శనివారం విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపను సందర్శిస్తూ గ్రామ ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడి, కరపత్రాలను అందజేశారు. గ్రామ అభివృద్ధి మరియు సంక్షేమం కోసం సమర్థమైన నాయకత్వం అవసరమని చెబుతూ, తమ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుపై వేసి అధిక మెజారిటీతో సర్పంచ్ అభ్యర్థి విక్రమ్ గౌడ్ ని గెలిపించాలని గ్రామస్థులను కోరారు. ప్రచార కార్యక్రమానికి మహిళలు, యువత మంచి స్పందన ఇవ్వగా, గ్రామంలో ప్రచారం ఉత్సాహభరితంగా కొనసాగింది.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా నివాళులు

పటాన్ చెరు, డిసెంబర్ 6 నమస్తే ఉదయం): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు గ్రామ పెద్దలు కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ పితామహుడని, బడుగు బలహీన వర్గాలకు దిశా నిర్దేశం చేసిన ఒక మహాశక్తి అని దేశ ప్రజల అట్టడుగు వర్గాల కోసం, మహిళలకు, కార్మికులకు, దళిత గిరిజనులకు అన్ని వర్గాల్లో వెలుగును నింపారని అంబేద్కర్ సేవలను కొనియాడారు. అందరూ సమాన హక్కులు పొందుతున్నామంటే అందుకు అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే కారణమన్నారు. అంబేద్కర్ చూపిన దారిలో ప్రతి ఒక్కరు నడవాలని, అంబేద్కర్ సిద్ధాంతాలను ప్రతి ఒక్కరు ఆచరించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షులు ఇది గాని మల్లేష్, ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు కంది ప్రవీణ్ ,బిక్షపతి, వినేష్ గ్రామ నాయకులు మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, చిట్కుల్ వెంకటేష్, బిక్షపతి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు



# పటాన్చెరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్

## ప్రారంభించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు, డిసెంబర్ 6 (నమస్తే ఉదయం): ఆసియా లోనే అతిపెద్ద పారిశ్రామికవాడగా పేరు పొందిన పటాన్ చెరు నియోజకవర్గంలో విద్యార్థులకు పారిశ్రామిక రంగంలో ఉపాధి అవకాశాలు లభించాలన్న సమున్నత లక్ష్యంతో దశాబ్ద కాలం పాటు కృషిచేసి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేశామని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం కళాశాలలో జెకె ఫెన్నార్ మరియు కిర్బీ పరిశ్రమల సౌజన్యంతో 35 లక్షల రూపాయల తో ఏర్పాటు చేసిన నూతన కంప్యూటర్ ల్యాబ్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు కోసం జీవో జారీ కాగా ప్రస్తుత ప్రభుత్వంలో కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కళాశాల ప్రారంభమైన మొదటి సంవత్సరంలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డిగ్రీ కళాశాలలో క్లాస్ రూమ్ లు ఏర్పాటు చేయడంతో పాటు కంప్యూటర్ ల్యాబ్ సైతం అందుబాటులోకి తీసుకొని రావడం జరిగిందన్నారు. తల్లిదండ్రుల ఆశలు వమ్ము చేయకుండా ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించి పటాన్చెరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు రాష్ట్ర జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకుని రావాలని ఆయన సూచించారు. ప్రస్తుత సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ ను తరిమికొట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. కంప్యూటర్ ల్యాబ్ కోసం 35 లక్షల రూపాయల సిఎస్ఆర్ నిధులు కేటాయించిన జెకె ఫెన్నార్, కిర్బీ పరిశ్రమ యాజమాన్యాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు విద్యార్థులు మాట్లాడుతూ అత్యంత నిరుపేద కుటుంబంలో నుండి వచ్చిన తమకు కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సౌకర్యాలు అందించడం పట్ల ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733